ENADU
10 SEP 2020

## మీసాల వెంకన్న రథానికి రక్షణ కల్పించాలి

యానాం: యానాంలో షెడ్డులోనున్న మీసాల వెంకన్న రథానికి రక్షణ కల్పించాలని నేటివ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మద్దించెట్టి జియ్యన్న డిమాండ్ చేశారు. ఆలయాల ఆస్తుల సంరక్షణ విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ ఎల్‌జీకి వినతిపత్రం పంపినట్లు ఆయన తెలిపారు.

## ఇండోర్ స్టేడియం పునఃప్రారంభం

యానాం: యానాంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఇండోర్‌స్టేడియాన్ని పునఃప్రారంభించేందుకు అనుమతించినట్లు పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు. ఉదయం 6 నుంచి 9, సాయంత్రం 5.30 నుంచి 8.30 గంటల వరకు స్టేడియం తెరిచి ఉంటుందని, కొవిడ్ నిబంధనలు ప్రకారం 60 ఏళ్లు దాటిన వారు, 10 ఏళ్ల లోపువారు స్టేడియంలో ప్రవేశించేందుకు అనుమతిలేదన్నారు.

**యానాం:** యానాంలోని 132 కె.వి. సబ్ స్టేషన్‌కు వెళ్లే లైన్లు, సంబంధిత యంత్రాల వార్షిక తనిఖీ, పరీక్షల నిమిత్తం గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ తొత్తరమూడి రాఘవరావు తెలిపారు.

ANDHRA JYOTHI
10 SEP 2020

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యానాం, సెప్టెంబరు 9: నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గురువారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ టి.రాఘవరావు తెలిపారు. కాకినాడ నుంచి యానాం వచ్చే 132కేవీ, 220కేవీ మెయిన్‌లైన్లకు కాకినాడలో మరమ్మతుల నేపథ్యంలో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## నవంబరు 16న ఓటర్ల డ్రాఫ్ట్ రోల్ ప్రదర్శన

యానాం, సెప్టెంబరు 9: పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లకు సంబంధించిన డ్రాఫ్ట్ రోల్‌ను నవంబర్ 16న ప్రదర్శించనున్నట్టు యానాం పరిపాలనాధికారి, ఓటరు నమోదు అధికారి శివరాజ్‌మీనా తెలిపారు. ఇందుకు సంబంధించి పుదుచ్చేరి ఎన్నికల శాఖ ప్రకటన విడుదల చేసిందన్నారు. మార్పులు, చేర్పులకు డిసెంబరు 15వరకు అవకాశం ఉందన్నారు. 2021 జనవరి ఒకటో తేదీ నాటికి 18ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. తుది ఓటర్ల జాబితా జనవరి 21న ప్రదర్శించనున్నట్టు చెప్పారు. వివరాలు పుదుచ్చేరి ఎన్నికల శాఖ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు. డిసెంబరు 12,13 తేదీల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు.

SAKSHI
10 SEP 2020

## వెంకన్న రథానికి రక్షణ కల్పించాలి

యానాం: యానాంలో వేంచేసియున్న శ్రీభూసమేత వేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన రథానికి రక్షణ కల్పించాలని ఎల్జీ కిరణ్‌బేడీకి యానాం నేటివ్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మద్దింశెట్టి జియ్యన్న బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం ఉన్న రథానికి సుమారు 70 సంవత్సరాలు, ఆలయానికి 400 సంవత్సరాల చరిత్ర ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక కొత్తబస్టాండు వద్ద నిలిపి ఉంచే వెంకన్న రథానికి రక్షణ కల్పించాలని ఎల్జీకి రాసిన ఉత్తరంలో పేర్కొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

యానాం: కాకినాడ నుంచి యానాంకు ఉన్న 132 కేవీ ఫీడర్ వార్షిక మరమ్మతులు, డెల్టాటెస్టింగ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు యానాం విద్యుత్తు శాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

PRAJA SAKTHI
10 SEP 2020

## వెంకట రమణ కుటుంబానికి సాయం

యానాం : యానాం టాక్సీ వర్కర్స్ యూనియన్ సభ్యులు బొంతు వెంకటరమణ ఇటీవల మరణించగా ఆయన కుటుంబానికి కార్మికులు బుధవరం రూ.10 వేలు అందజేశారు. యూనియన్ అధ్యక్షులు కుంచె సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. టాక్సీ డ్రైవర్లు కారోనా కాలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొటున్నామని, ఈ కార్యక్రమంలో మధుబాబు, కృష్ణ ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.